Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the [illegible] Press, Bashees Bagh, Hyderabad-29. Editor: S. Bhaskarakrishna. [illegible]

గంటల పంచాంగం

1977 ఏప్రిల్ 29 శుక్రవారం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి ఉ. 7—52, సూ. అ. 5. 4—02, నక్షత్రం ఉ. 12—28ం 2—02 ఉ.

1977 ఏప్రిల్ 30 శనివారం శుద్ధ ఏకాదశి ఉ. 6—22, పిమ్యా ద్వాదశి ఉ. 4—11, ఉత్తరభద్రపదా రా. 2—39 నక్షత్రం ఉ. 10—49ం 12—19 ఉ.

శ్రీమతి శంభుప్రసాద్ కుంతీదేవి (1958—1972)

ఆంధ్రపత్రిక

ఒరలోనియది యొప్పారించి
[illegible] తన వజ్రంబునకును దా
[illegible] కుయికి
[illegible] వరదా ధర; వధుమల కొల్చెన్
(మహాభారతము)

శ్రీశుభకృత్ సం. వైశాఖ శుద్ధ దశమి శుక్రవారం

తజ్వాతో స్నేహ సంబంధాలు

భారతదేశం స్వతంత్రం అయిన నాటినుంచీ సోవియట్ రష్యాతో స్నేహ సంబంధాలు పెంపొందుతూనే వున్నాయి. భిన్నమయిన సామాజిక, ఆర్థిక వ్యవస్థలు కలిగిన రెండు దేశాల మధ్య స్నేహం సామరస్యాలు సిద్ధించే వనరులకానికి ఇవి నిదర్శనాలుగా కూడా వుంటూ ఒకదానొకటి గౌరవభావం వుండి, సమానస్థాయిలో వ్యవహరించటానికి సిద్ధపడినప్పుడే ఇటువంటి సంభవమని మరీ చెప్పనక్కరలేదు. ఇందుకు భారతదేశం అనుసరిస్తూన్న విదేశ విధానం తీరులో దోహదం అయిందనటంలో సందేహం లేదు. ఆ విధానాన్ని రూపొందించిన రాజకీయ పక్షం ఇటీవల పదవ్యుతి పొంది, మరొక రాజకీయపక్షం పరిపాలనలోకి రావటం జరిగింది. ఈ పక్షం అదే విధానాన్ని కొనసాగిస్తుందా లేదా అన్న సంశయం సోవియట్ రష్యాకు కలవరపాటు అనవసరమేనిరూపిస్తుంది. ఆ సంశయ నివృత్తి కోసమే ఆ దేశపు విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో హుటాహుటిగా ఢిల్లీ వచ్చివుంటారని అనుకోవచ్చు. శ్రీ గ్రోమికో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, విదేశాంగ మంత్రి శ్రీ వాజపేయితోనూ, ఇతర ముఖ్యులతోనూ మూడు రోజుల సుదీర్ఘ సంభాషణలు జరిపారు. అనంతరం ఉభయ పక్షాలూ విడుదలించిన దానినిబట్టి, ఆయన 'క్లైమంగా వెచ్చని లాభంగా వెళ్ళినట్లే భావించవచ్చు. ఫలితంగా మన దేశానికి ఆ దేశంతో కుదుర్చుకున్న మూడు ముఖ్యమయిన ఒప్పందాలు మినహాయిస్తే ఇవి ఉభయ దేశాల స్నేహ సంబంధాలను ఇంకా వృద్ధి చేస్తాయని ఆశించవచ్చు.

శ్రీ బసిరెడ్డి

శ్రీ పెంచికల బసిరెడ్డి మృతితో రాష్ట్ర రాజకీయ రంగం ముక్కుకు సూటిగా వడిచే ఒక ప్రజ్ఞావంతుని కోల్పోయింది. స్వాతంత్ర్య పోరాటపు రోజులలో రాజకీయాలలో దిగిన వలువురిలానే ఆయనా న్యాయవాది. మంచి సంపాదనలో వుంటూ దేశభక్తితో ఆ వృత్తిని త్యజించారు. చకచకా బాధతోకూడిన ఉన్నత పదవులు ఆయనను వరించాయి. తన మనస్సుకు నచ్చనప్పుడు వాటిని కూడా ఆయన త్యజించారు. ఆయన త్యాగ సాయంగా మించారు. ఆయనమైన ఆలోచనాపరులు దళవారు రాష్ట్రానికేకాదు దేశానికే నిత్యుడా నిలిచారు. శ్రీ బసిరెడ్డి అనుయాయులకూ, కుటుంబానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

యువజన కాంగ్రెస్‌లో సభ్యతాసాధనకు వి. బి. రాజు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: యువజన కాంగ్రెసులోని రెండు వర్గాలను సమైక్య పరిచే బాధ్యతను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ స్వరణ్‌సింగ్ అఖిల భారత కాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.బి. రాజుకు అప్పగించారు. యువజన కాంగ్రెసులో రెండు వర్గాలు ఉన్నాయి. ఒక వర్గానికి దానికి శ్రీ ప్రియరంజన్‌దాస్ మున్షీ, మరొక దానికి శ్రీ జనార్దన్ సింగ్ గెహ్లోట్ అధ్యక్షత వహిస్తున్నారు. సంస్థపై ఆధిపత్యం వహించడానికి ఈ రెండు వర్గాలు ఒక దానితో ఒకటి తగువు లాడుకుంటున్నాయి.

ఈ రెండు వర్గాలతో శ్రీ వి.బి. రాజు ఈ వరకే చర్చలను ప్రారంభించారు. మే మొదటి వారంలో ఏ.ఐ.సి.సి. సమావేశాలు ప్రారంభమయ్యేలోగా రెండు వర్గాలు కలసి పోయి యువజన కాంగ్రెసు సమైక్యంగా ఉండటానికి వీలేర్పడుతుందని శ్రీ రాజు ఆశిస్తున్నారు. శ్రీ దాస్ మున్షీ, శ్రీ గెహ్లోట్‌లతో మాత్రమే కాకుండా అత్యవసర పరిస్థితిలో యువజన కాంగ్రెసు అధ్యక్షురాలిగా పనిచేసిన శ్రీమతి అంబికా సోనీతో కూడా ఈ విషయమై చర్చలు జరిపారు.

రానున్న శాసనసభ ఎన్నికలలో యువకులు ప్రధానమైన భూమికను నిర్వహించాల్సి ఉన్నది. కాబట్టి యువజన కాంగ్రెసును సమైక్య పరచడం త్వరగా పూర్తికావాలని అధిష్టాన వర్గం అభిప్రాయ పడుతున్నది.

గెహ్లోట్ వర్గానికి శ్రీ సంజయ్‌గాంధీ మద్దతు ఉంది. శ్రీ దేవకాంత్ బరువా కాంగ్రెసు అధ్యక్షుడిగా ఉన్నప్పుడు శ్రీ దాస్‌మున్షీ యువజన కాంగ్రెసు అధ్యక్షుడిగా నామినేటు చేయబడ్డారు. రెండు వర్గాల వారు ఎవరికి వారు తమకు యువజన కాంగ్రెసులో మెజారిటీ ఉన్నదని వాదిస్తున్నారు. ఏ.ఐ.సి.సి. తమ వర్గానికే జాతీయ యువజన కాంగ్రెసుగా అధికారికంగా గుర్తించాలని వారు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో జనతాపార్టీ ఓటమికి కారణాలు

3

డా. పి.యల్ మంత్రి నిజాలు

ప్రత్యేకత్వ ఉద్యమం, ఆంధ్ర రాష్ట్రంలో నేడు ఎక్కువగా కుదురుపడిపోయింది. ఎన్నికల ప్రచార సందర్భంలో వివిధ రాజకీయ పార్టీలు ప్రజల పొరబాట్లని సంస్థలు కొట్టివేసి, అసెంబ్లీ సభ్యులు, పార్లమెంటు సభ్యులు వారికి, ప్రభుత్వ పెద్దలను కూడా అభ్యర్థులే కలవడం జరిగింది.

ఎన్నికల ప్రచారపు వెనుకటి, ప్రచారం కొనసాగుతున్న తీరులోనే, కొట్టి పారేసే ప్రయత్నం విరోధాలు పార్టీలు ప్రచారం జరిగింది, ప్రజాబాహుళ్యమీద మరిన్ని నోట్లు, గతంలో అప్పటి పార్టీ కిట్టిన్లు గామండి, ప్రస్తుతం కేంద్ర పదవులలో వున్న పార్టీ కూడా, ఎన్నికల ప్రచారకాలంలో, మరికొంత పెరుగుతూనే జరిగింది. కనీసం కాలాది కార్యక్రమాలపై అధికారులపై ఒత్తిడి తెచ్చి, కాంగ్రెసుకు లాభం చేకూరే విధంగా, వినియోగించుకోవడం జరిగింది. ఈ పద్ధతులన్నింటినీ, ఈ రచయిత ఉదాహరణలతో, తంతిద్వారా ఎలక్షన్ కమిషన్ దృష్టికి తేవడం జరిగింది. ఈ ఎన్నికల సమయంలో ధనం ఎంత స్థాయిలో ప్రవహించింది ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పనిలేదు.

ఈ మన గ్రామాలన్నింటా, నర్సంపేట, పాలకుర్తి, బ్రాహ్మణ కొత్తపల్లి, ప్రాంతాలు, గ్రామాలలో పోలీసుకాంగ్రెసు పక్షంలో ఇరుకుపోయినవారే. వీరు న్నింటికీతోడూ ఈ అభ్యర్థుల బంధువులు, పంచదార, ఎరువులు కోటా, పట్టాలు, ఉద్యోగాలు, బదిలీలు ఇలా రకరకాల సామాన్యులు కూడా అధికార పక్షంవారి చేతిలో ఇరుక్కుపోయారు. పరిస్థితి పట్టుకారి చేతిలో ఇరుక్కుపోయారు.

అయితే, ఈ ఆధిపత్యాలు, ఎన్ని ఉపాయాలు, మన రాష్ట్రంలో పనిచేయలేదూ? ఉత్తరాలలో చేరా? అని ప్రజలు కాలక్షేపం అంటూనూ, తంతులకు, కాలంలో, దాన్లోకూడా, మన మిత్రులు, అధికార కాంగ్రెసు పెద్దలు, ఇటువంటి పాటలో వారికి పాడుతూ, మిగతా రాష్ట్రాలు వారికిలేరు, ఇటువంటి పాటలో మన వారికి దీటుకాలేదు. అంతమాత్రం ఈ ఎన్నికల సమయంలో ఇటువంటి పద్ధతులు అమలుపరిచిన స్థాయిలో జరిపినట్లయితే, మన కాంగ్రెసు పెత్తందార్లు.

ఇటువంటి పెద్ద కాలకూటాన్ని మన రాష్ట్రంలో జనతా పార్టీ మోసగించి వేయవలసి వచ్చింది. అంతేగాని ఇది ఎవరో అన్నట్లు, అడవాళ్ళు పెద్దగానూ, ఆడవాళ్ళు—మగవాళ్ళు అనే రీతిగ లేవ్వ వాట్లు పిలలేదు. వీరిలోపల్లా మాత్రం తన—ప్రజలు ఆదరణ ఆశే పడ్డతనే. ఆశ కాస్తా, ఆశ—దాసోహ పేరుతోనుండగా 1971 ఎన్నికలు మారిన కాంగ్రెసుకు పోల్చితే సుమారు 2 ఎమ్మెల్యేలూ, ఎంపీలూ పెరిగి వుండి వుండేది.

జనం బాగా పెరిగింది

ప్రస్తుతం జనతా పార్టీలోకి వచ్చిన పార్టీలు సభ్యులు, మార్కిస్టు పార్టీ 1971 ఎన్నికలలో మనరాష్ట్రంలో పోటీచేసిన కొట్టు శేకం 18.74 శాతం అయితే, ఈ ఎన్నికలలో 61 శాతం పోటీ చేసిన కొట్టు పరిపాలించాలు, జనతా పార్టీ, జనతాలో ఒప్పందంతోపున్న మార్క్సిస్టు పార్టీ కూడా అదేమాదిరి కొట్టు శేకం కూడా 10 నుండి 37 శాతానికి పెరిగింది. ఇది అంత సామాన్యమైన పరిణామం కాదు.

పోయిన కొట్టులో మాటికి 40, 50 మంది పోటీలో కూడా, జనతా పార్టీ కొట్టు వివిధ పార్టీలో, కొడి పోటీలు జరిగింది. ఆదే విధంగా చేరు పోటీలు పార్టీలో కొట్టును సంపాదించిన కాంగ్రెసు, ఆరడుగుల పోటీలు కొట్టింది. ఇదంతా మన కొట్టేలను విధానంలోకొచ్చు తోపుపట్ల జరిగింది. ఆదుకునే శ్రీ జి. వి., శ్రీ తాళ్ళూంజే పంతులు ఎన్నికల సిద్ధాంతాల్లో మన కూడాడం గమనించి పట్టుకోలేక.

(అయిపోయింది)

ఆంధ్రప్రదేశ్ కొత్త గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ

ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా నియమితురాలైన శ్రీమతి శారదా ముఖర్జీ 1919 ఫిబ్రవరి 24 న బొంబాయిలో జన్మించారు. తండ్రి శ్రీ సీతారామ్ పండిట్. బొంబాయిలోనే కెథిడ్రల్ బాలికోన్నత పాఠశాల, ఎలిఫిన్‌స్టన్ కాలేజి, న్యాయకళాశాలల్లో విద్యాభ్యాసం చేశారు. అర్థశాస్త్రంలో బి.ఎ. ఆనర్స్ డిగ్రీ, లా డిగ్రీ గడించారు.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అప్పటి ప్రొక్లామేషన్ లీడర్ సుభాష్ ముఖర్జీని వివాహమాడారు. ఆయన ఆ తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ పదవికి చేరుకున్నారు. భారత వైమానికదళం ప్రధానాధికారి అయిన వ్రజ్రప్రభు భార్యతియుడు. 1960 నవంబరులో ఢిల్లీ నివాసానికి వెళ్లారు. అక్కడ దుర్మరణానికి గురియయ్యారు.

శ్రీమతి శారదా ముఖర్జీ అనేక సంవత్సరాలుగా సాంఘిక సేవా కార్యకర్తగా వ్యవహరిస్తున్నారు. చనైర్ హౌస్ ఇండియా ట్రస్ట్, మండలి సభ్యులుగానూ, సెంట్రల్ ట్రస్ట్ సభ్యులుగానూ, భారతీయ వైమానిక దళం సంక్షేమ సంఘం కార్య నిర్వాహక సభ్యులుగానూ వ్యవహరిస్తున్నారు. వేమక అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షతన ఉన్న పౌర కేంద్ర సంఘంలో భాగంగా ఉన్న సాయుధ దళాల సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా కూడా వ్యవహరించారు. పరిపాలనా సంస్కరణల సంఘంలో ప్రజారోగ్య, రక్షణ విషయాల అధ్యయన బృందం సభ్యురాలుగా కూడా ఆమె వ్యవహరించారు.

1962లోనూ, 1967 లోనూ కాంగ్రెస్ టికెట్‌పై ఉత్తర రత్నగిరి నియోజకవర్గం (పశ్చిమ బంగ) నుండి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

ఆమె అఖిల భారత కాంగ్రెస్ సంఘం సభ్యురాలుగానూ, అఖిల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఎగ్జిక్యూటివ్ సంఘం సభ్యురాలుగానూ వ్యవహరించారు. 1969 లో కాంగ్రెస్‌లో చీలిక ఏర్పడిన తర్వాత ఆమె కాంగ్రెస్ (వో)లో చేరారు. అది ఇప్పుడు జనతాపార్టీలో భాగంగా ఉంది. పార్లమెంటు సభ్యురాలుగా ఆమె జాతీయ ఏప్రిల్ బోర్డువంటి ముఖ్యమైన సంఘాలలోనూ రక్షణ మంత్రిత్వ శాఖ సంఘం వంటి పార్లమెంటరీ సంఘాలలోనూ సభ్యురాలుగా వ్యవహరించారు. జాతీయ విద్య తరవో పోదువు సంఘ సంఘం వగైరా అధ్యక్షురాలుగా కూడా ఉన్నారు. ఆర్థిక వ్యవహారాలలోనూ, తత్వ శాస్త్రంలోనూ, సంస్కృత సాహిత్యంలోనూ, రక్షణ వ్యవహారాలలోనూ ఆమెకు అత్యంత ఆసక్తి ఉన్నది. దానితోపాటు రక్షణ, రాజకీయ సమస్యలపై ఆమె వ్యాసాలు ప్రచురించారు. క్రీడలు, సంగీతం, పటనంలో ప్రత్యేకత ఉంది. యూరప్, అమెరికా, పశ్చిమాసియా, దూర ప్రాచ్య దేశాలలో విస్తృతంగా పర్యటించారు. పశ్చిమ జర్మనీ, యు. కె, హంగరీ దేశాలకు పార్లమెంటరీ ప్రతినిధి వర్గ నాయకురాలిగాను, పోలియట్ యూనియన్, అప్టర్ మంగోలియా మొదలైన దేశాలకు ప్రతినిధివర్గ సభ్యురాలిగా వెళ్లారు.

లేఖలు

మేడపాడు వంతెన

ఆర్యా, తూర్పు గోదావరి జిల్లాలో మండపేట—రాజమండ్రి రోడ్డుపై మధ్యలో నున్న మేడపాడు లాకుల వద్ద వంతెన చాలా శిథిలావస్థలోనున్నది. వంతెన ప్రక్కనవుండే గోడ కూలిపోయినది. ఈ గోడ లేనందున వంతెన ఎక్కి, దిగే వాహనములు మలుపు తిరిగేటప్పుడు కాల్వలో బోల్తాపడే అవకాశమున్నది.

కళ్లకు కొట్టవచ్చినట్టు కనపడుతున్న ఈ ప్రమాదాన్ని పరిశీలించి వెంటనే అవసరమైన మార్పులు, మరమ్మత్తులు చేయిస్తే, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా నివారించబడుతుంది.

ఎం. ఎస్. చౌదరి, మండపేట

టీచర్ల వేతనాలు

ఆర్యా! యు. జి. సి. స్కేల్సు ప్రకారం కాలేజీ టీచర్ల వేతనంలో 45 శాతం మాత్రమే బి. ఇడి. టీచర్లకు లభిస్తుంది. ఇంత వ్యత్యాసం పూర్వమెన్నడూలేదు. ఇతర రాష్ట్రాలలోను, ఇతర దేశాలలోను ఉండదనుకుంటున్నాను. కనుక పూర్వంవలె బి. ఇడి. టీచర్లకు కాలేజీ టీచర్ల వేతనంలో 65 శాతం ఉండునట్లు, వేతనాలను సవరించివారికి ఈ సానుకూల సమాజంలో న్యాయం చేకూర్చమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నాను.

స్వగ్రామానికి 15 కి. మీ దూరంలోగా పనిచేయుటానికి నోచుకోని టీచర్లకు హెచ్. ఆర్. ఎ. ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయవలసినదిగా.

యస్. చంద్రశేఖర్, 13వ వార్డు, గుడివాడ.

విముక్తి చేయాలి

ఆర్యా! ప్రతి 5 సంవత్సరములకు ప్రభుత్వముచే సేకరించబడు పశుగణాంక సెన్‌సస్ తీయు కార్యక్రమము ఆయా పురపాలక సంస్థల క్రింద పనిచేయు ఉపాధ్యాయులకు కేటాయించుటవలన జరుగుచున్నది.

ఈ కార్యక్రమము ఏప్రిల్ 15నుండి మే 2 వ తేదీలోపల పూర్తి చేయవలసియున్నది. ఈ కాలము విద్యార్థులకు సాంవత్సరిక పరీక్షలు జరిగి ప్రమోషన్ జాబితాలు సిద్ధపరచవలసియున్న అతి ముఖ్యమైన సమయము. ఇటువంటి అమూల్య కాలమును పశుగణాంక సెన్‌సెస్ తీయు నిమిత్తం ఉపాధ్యాయులను నియమించుట విద్యాభివృద్ధికి తీరని నష్టము వాటిల్లుచున్నది.

మిక్కిలి ఎండల తరుణములో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి సెన్‌సెస్ సేకరించు కార్యక్రమము చేపట్టినందుకు గత రెండు పర్యాయములు ఎట్టి ప్రతిఫలము ముట్టచెప్పి యుండలేదు. కాన ఉపాధ్యాయులను ఇట్టి నెట్టి చాకిరినుండి భవిష్యత్‌లో విముక్తి కావించవలసినదిగా, ప్రస్తుతము సెన్‌సెస్ తీయు ఉపాధ్యాయులకు తగు ప్రతిఫలము ఇప్పించు ఏర్పాటు చేయించవలసినదిగాను ప్రభుత్వమును కోరుచున్నాను.

కె. వెంకటేశ్వరులు, ఉపాధ్యక్షుడు, ఆం.ప్ర. టీచర్స్ ఫెడరేషన్ బాపట్ల.

రెండ సంకటమా? సంబరమా?

ఆర్యా!: 19—4—77 వ తేదీ నందు సంధ్యలో రెడ్డ సంకటం పేరట స్వకీయ విలేఖరి పంపిన వార్తను చదివినాను.

ఆ శీర్షికకు సంధ్యలో రెడ్డ సంబరం అనుపేరుపెట్టినచో బాగుండునని నా భావన, ఏలనగా అనాదిమండి అది ఆంధ్రులు శ్మశాన వాటికలో గోతులు త్రవ్వడం తమ కుంటుంబత్తిగా జన్మహక్కుగా భావిస్తూ, అందుకై వారిలో వారు పోటీలు నడుతూ, గోతులు త్రవ్వినందు లకై అధిక మొత్తమును వసూలు చేయుచు పీడించుచున్నారు. పైగా గోతులు త్రవ్వినవారికి కర్మకాండవాడు కూడ అన్నము పెట్టి మామూళ్ళు ఇవ్వవలెను, ఇది వీరవారికి భరించరాని బాధగాయుండెడిది. ఈ దురాచారమును మాన్పించుటకు మాబోటివారు ఎంత ప్రయత్నించినను సాధ్యము కాలేదు. ఈ పని ఇటీవల రాజకీయ పరిణామాలవల్ల సాధ్యమయి నందుకు రెడ్లకు సంబరమేగాని సంకటమే మాత్రములేదు. జన్మనిచ్చిన తల్లి తండ్రులు మరణించినప్పుడు వారికై స్వతంగా గోతులు త్రవ్వడం హీనమని యేరెడ్డి కులజుడు భావించడు, సంతోషముగా ఆ పని చేసుకొనగలడు. పైగా హరిజనుల నీడనుండి విముక్తియు నందుకు మరింత సంబరపడగలడు. ఈ పరిణామము రెడ్లకు సంబరమేగాని సంకటమే మాత్రంకాదు, ఈ మార్పు లేవడానికి కారణమైన అధికారిని అభినందించుచున్నాను. రాష్ట్రంలోని హరిజనులందరు ఈ మార్గాన్ని అనుసరించగలరని ఆశిస్తున్నాను.

బత్తుల వెంకట రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యుడు గుత్తి 51541.

అయోధ్యకాండ

(యామిజాల పద్మనాభస్వామి)

67 వ సర్గ

నారాజకే జనపదే
శరణ్ సంతత మస్త్యతాం
శ్రూయతే తల నిర్దోషః
ఇష్వస్త్రాణా ముపాసనే 21

రాజులేని రాజ్యములో ధనుర్విద్యాభ్యాసములో వింటిత్రాటి ధ్వని వినిపించుట. (విలువిద్యపై ఎవ్వరికీ ఉత్సాహం, ఆసక్తి కుద్ది, అభ్యాసబుద్ధి, శ్రద్ధ— ఉండవు)

నారాజకే జనపదే
వణిజో దూరగామిన ।
గచ్ఛంతి క్షేమ మధ్వానం
బహుపణ్య సమాచితా : 22

అరాజకమైన రాజ్యములో వర్తకులు వివిధ వస్తువులను సక్రియార్థం తీసుకుని క్షేమంగా దూరదేశాలకు వెళ్లరు. (దారిలో దొంగల దోపిడీ జరుగుతుందని భయం)

నారాజకే జనపదే
చరత్యేకచరో వశీ
భావయన్నాత్మనాత్మానం
యత్ర సాయం గృహో మునిః 23

రాజులేని రాష్ట్రములో నిస్సహాయంగా (ఏకాకిగా) తిరిగే పరివ్రాజకుడు మనసు బ్రహ్మధ్యానంచేస్తూ సాయం కాలమయే సరికి ఏదోటికి చేరుతాడో అక్కడుండక నిర్లక్ష్యములో పోతూటుండవలసివస్తుంది. (అక్కడుకాల్చి దస్తు పెళ్ళేవాడు ఉండడు. యోగులకు, పరివ్రాజకులకూ అన్నానికి నివాసానికీ ఆధారం లేకుండా పోతుంది అని భావం)

(సశేషం)



మోడాలరి సమస్య

(ఈ క్రింది 'మా వూరి సమస్యలు' సంపాదకులకి ఈ నెల రోజూ పాట ఆంధ్రపత్రిక పంపుతూవుంటే, పాఠకుల్ని లక్షిస్తే విజయవాడ—హైదరాబాద్ లైన్‌లలో ఏదో ఒకటి సంపాదనను. ఈ సమస్యలను పొస్టుకార్డుల పైన మాత్రమే వ్రాసి పంపవలెను. ఇతరత్ర పంపినవి పరిశీలించబడవు.)

రాయరాంపల్లి కొరత

పక్క వూరికి కరెంటు ఉంది. మాకు లేదు.

సింగిరెడ్డి రాంరెడ్డి, తండ్రి సింగిరెడ్డి నరసింహారెడ్డి, వూరు : రాయరాంపల్లి, పోస్టు ఎల్లాపురం, సయా చొప్పదండి, (కరీంనగర్)

ముచిపోలు సమస్య

మా వూరి పంచాయతీ సమితి అప్పర్ ప్రైమరీ స్కూలుకి స్వంత భవనంలేదు. ఎనగంటి వెంకట్రామనాయుడు, ముచిపోలు గ్రామం, సయా లక్కుర్తి, శ్రీకాళహస్తి తాలూకా (చిత్తూరు)

బడి భవనం స్థితి

ఇక్కడి ఎలిమెంటరీ స్కూలు భవనం పరిస్థితి బాగా లేదు.

కానూరి వేణుగోపాల్, గోకినంపాడు, కొత్త గంటిపాలెం పోస్టు, సయా పెదగొన్నూరు, కైకలూరు తాలూకా (కృష్ణా జిల్లా)

దినఫలం

29-4-77 శుక్రవారం

ఆజ సం 1899 వైశాఖ మాసం 9

మేషం : వృత్తి వ్యాపారాలు ప్రత్యామ్నాయకరంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం : అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. దైనందిన కార్యాలు నెరవేరతాయి.

మిథునం : అధికారుల ఎదుట జరగవలసిన వ్యవహారాలు జాగరూకతతో సాగుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

కర్కాటకం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కట్టుకొంటారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి.

సింహం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. బంధు మిత్రులను కట్టుకొంటారు.

కన్య: ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

తుల : పారిశ్రమిక వ్యవహారాలు జాగరూకతతో సాగుతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం : అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రతిపత్తులు పెరుగుతాయి. బంధువులకు సహాయం చేస్తారు.

ధనుస్సు : వృత్తి వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు అందగలదు.

మకరం : మీ తాలూకు సమస్యలే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆందోళన కలుగుతుంది.

కుంభం : ప్రయోజనంగల సంభవాలు మీ ఇరువురిగలరు. పాటవారిలో గౌరవం పెరుగుతుంది.

మీనం : మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. పుణ్యకార్యాలు నెరవేరతాయి.

—మహేష్]

భార్యను శంకించి చంపిన భర్తకు యావజ్జీవ ఖైదు

కర్నూలు, ఏప్రిల్ 28 : భార్య శీలాన్ని శంకించి ఆమెను హత్య గావించిన భర్తకు ఇక్కడి ఇన్‌చార్జి జిల్లా సెషన్సు జడ్జి యావజ్జీవ కైదు శిక్ష విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ఇలా ఉంది: మూకెళ్ల గ్రామంలో గొల్ల మద్దులేటి భార్య లక్ష్మిదేవి కురువ మద్దులేటి అనే వానితో అక్రమ సంబంధం కలిగి ఉన్నదని పుకార్లు వ్యాపించాయి. ఆ పుకార్లను నిజమని నమ్మి గొల్ల మద్దులేటి భార్య శీలాన్ని శంకించాడు. 1976 ఆగస్టు 23న ఆమెను తన వెంట తీసుకువెళ్లి తమ గ్రామానికి సెంగేళ్లకి రైలుస్టేషనుకు సమీపాన గుట్టలలో రాళ్లతో కొట్టి చంపాడన్నది పోలీసు అభియోగం.(స్వ.వి.)

సంగ్రహ వార్తలు

అందోలు తాలూకా గ్రామాధికార్ల సమావేశం

అందోలు తాలూకా గ్రామాధికారుల సంఘం ప్రథమ సమావేశం ఇటీవల సంఘ వ్యవస్థాపకుడు శ్రీ పాపుపంతులరెడ్డి, అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వం భద్రపరచే ఆదేశాలుపాటిస్తూ పరిరక్షిస్తున్న రికార్డులు ప్రాసీ ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికీ నష్టం రాకుండా నడుచుకోవాలని గ్రామాధికారులను ఆయన అర్థించారు. సంఘాభివృద్ధి కొరకు అంతా కలిసి పని చేయాలి, పరిధులు పత్యారీలు మన్నెమచూరీల వ్యాయమైన హక్కుల కొరకు కృషి చేయాలని అన్నారు.

గత యేడాది లెక్కల వివరాలు సంఘానికి పాత కమిటీ సమర్పించాలని నిర్ణయించింది. ప్రభుత్వం మంజూరు చేసిన టి.వి., టి.వి.లను పరిధులు, పట్వారీలకు మన్నెమచూరీలకు వెంటనే పంపిణీ చేయాలని నిర్ణయించింది.

వాణీ పఠనాలయం ప్రారంభం

వరంగల్ రంగశాయిపేటలో యువకులు, పుర ప్రముఖులు కలసి వాణీ పఠనాలయాన్ని ఇటీవల ప్రారంభించారు. జనతా పార్టీ నాయకుడు శ్రీ జంగారెడ్డి, శ్రీ మాచెర్ల లింగయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. శ్రీ బక్కి సత్యదేవ్ అధ్యక్షత వహించారు. సర్వశ్రీ వనం మధుసూదన్, కంచె కొమరయ్య, భద్రయ్య గ్రంథాలయ ప్రాముఖ్యం, అభివృద్ధి గురించి మాట్లాడారు.

నంద్యాల మున్సిపాలిటీలో పూర్తి పన్నుల వసూలు

నంద్యాల పురపాలక సంఘంలో 1976 77 కు గాను క్రితం సంవత్సరంవలెనే పన్నులు నూటికి నూరుపాళ్ళు వసూలైనాయి. స్పెషల్ ఆఫీసరు, మేనేజరు, పన్నులు వసూలుచేసే సిబ్బంది కృషివలన ఇది సాధ్యమైంది. (స్వ. వి.)

రాష్ట్ర వికలాంగుల సంఘం నూతన కార్యవర్గం

ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సంఘం సర్వ సభ్య సమావేశం ఇటీవల నారాయణగూడా వై. ఎం. సి. ఏ. హాలులో జరిగింది. డా.ఎస్. యాదగిరిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం ఈ క్రిందివారిని 1977—78 కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నది. డా. ఎస్. యాదగిరిరెడ్డి—అధ్యక్షుడు, శ్రీ సద్యుడ్ ఇల్యాస్, శ్రీ సాంబశివరావు—ఉపాధ్యక్షులు, శ్రీ ఎస్. ప్రభుచరన్—ప్రధాన కార్యదర్శి, శ్రీ టి. కొమరయ్య—గౌరవ కార్యదర్శి, శ్రీ డి. పి. మిత్రా—కోశాధికారి. మరి నలుగురు కార్యదర్శులు, ఆరుగురు కార్య నిర్వాహక సభ్యులు కూడా ఎన్నిక అయినారు. శ్రీ సి. ఎ. ఆడమ్స్ ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

శ్రీశైల క్షేత్రంలో కుంభముల ఊరేగింపు

శ్రీశైల భ్రమరాంబ సన్నిధిని ఇటీవల క్షేత్ర కార్యనిర్వహణాధికారి శ్రీ టి.సూర్యయ్య పర్యవేక్షణలో జరిగింది. ఆమ్మవారి ఆదేశమనుసరించి చెంచుల భక్తి ఈ ఉత్సవంలో భయంకరంగాను, ఆకర్షణీయంగాను ఉంది. సుమారు 200 మందికి పైగా పెంకాయలను తమ తలలపై మీద పగులగొట్టడం, శ్రీ చక్ర ఫలకముల మీద తమతలలబాదుకోవడం ప్రదర్శించడం అయినా ఎవరికీ బాధకలగక పోవడం అత్యద్భుతమైన విషయం పరిస్కరించగలమని వాగ్దానం చేశారని అధికారి పత్రికలకు తెలియజేశారు.

పులివెందులలో స్వచ్ఛంద అగ్ని నివారక దళం ఏర్పాటు

పులివెందుల గ్రామ పంచాయితీ నిర్వహణ క్రింద స్వచ్ఛంద అగ్ని మాపక సేవా దళ కేంద్రానికి అగ్నిమాపక శాఖ డైరెక్టరు శ్రీ పి. జగన్మోహన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ప్రాంతీయ అగ్నిమాపక దళ శాఖాధికారి శ్రీ బి. కృష్ణమూర్తి ప్రసంగించారు. అగ్ని మాపక కార్యక్రమంలో శిక్షణ పొందిన పంచాయితీ సిబ్బంది ప్రదర్శన ఏర్పాటైంది. సర్పంచి శ్రీ డి. రంగారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో శ్రీ జగన్మోహన్ ప్రసంగిస్తూ రాష్ట్రంలో స్వచ్ఛంద అగ్నిమాపక సేవాదళం ఏర్పాటు కావడం ఇదే ప్రథమం అన్నారు. ఇది విజయవంతమైతే ఇతర చోట్లకూడా ఇలాంటి దళాలు ఏర్పాటుచేసే విషయం ఆలోచించవచ్చన్నారు. ఆస్తోంటుపోలీసుమూరాం పెండెంటు శ్రీరామ ప్రతాప్‌సింగు, తాలూకా సమాచార పౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎన్. సత్యనారాయణ, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరైనారు.

గుంతకల్లులో మంచినీటి కొరత నివారణకు విజ్ఞప్తి

గుంతకల్లు పట్టణంలోని చెదుడుబావులు, బిగడుబావులో, నీరు బాగా తోడుకుపోయి పట్టణంలోని 80 వేలమ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రకటనులు, రహదారులు
మరియు భవనముల శాఖ
సూపరింటెండింగు ఇంజనీరు వారి
కార్యాలయము, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.
టెలిఫోను నెం. 1085.

సవరణ నోటీసు

సవరణ నోటీసు నెం. 11422/D2/76 తేది 24—4—77 చిన్ సెంటరు నోటీసు నం. 35/76—77 తేది 19—2—77 మరియు సవరణ నోటీసు నం. 11422/D 2/76 తేది—15—3—77 మరియు సవరణ నోటీసు నం. 11422/D 2/76, తేది—7—4—77 అనుగాను సవరణ.

పైన ఉదహరించిన టెండరు నోటీసులో కనబరచిన క్రింది పనులకు టెండర్లు తీసుకొన బడు గడువు తేది 29—4—77 నుండి 10—5—77 తేదికి పొడిగించడమైనది.

1. మద్రాసు — కలకత్తా లైన్లు 52/0 నుండి 65/0 వరకు వెడల్పు చేయుట మరియు తారు రోడ్డు వేయుట.

టెండరు షెడ్యూళ్ళ కొరకు దరఖాస్తులు తేది 29—4—77 పాయంత్రం 5 గంటల వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయములో తీసుకొన బడును. సదరు టెండరు షెడ్యూలులు తేది 4—5—77 నుండి 6—5—77 వరకు ఆఫీసు పని వేయు కాల పరిమితులలో సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయమునుండి పొంద వచ్చును

షరా: ఇతర నిబంధనలలో ఎట్టిమార్పులులేవు

దా॥ సే. గోవిందస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రకటనులు, రహదారులు మరియు
భవనములశాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

భారత ప్రభుత్వము.
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్
ఇండియన్ స్పేస్ రిసర్చ్
ఆర్గనైజేషన్,
SHAR సెంటర్
నెం. 06/0206/3—6—IV—26—4—1977

టెండరు నోటీసు

శ్రీహరి కోట హౌసింగ్ కాలనీ వద్ద ఈ క్రింది పనులను నిర్వహించుటకు ఆయా వ్యాపారములలో అనుభవము గల వ్యక్తుల నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. శ్రీహరికోట, (పిన్—524124 నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

వ. నెం.	అయిటము	సంఖ్య
1.	ప్రొవిజన్ & క్రోకరీ షాపులు	2
2.	కూరగాయల షాపు	2
3.	కైలరింగ్ షాపు	1
4.	ఫ్యాన్సీ గూడ్సు షాపులు	2
5.	కూల్ డ్రింక్స్ షాపు	1

టెండరు ఫారములు, షరతులు, నిబంధనలను స్వంత చిరునామా వ్రాసిన 20X10 సెం. మీ. కవరు మరియు అకౌంట్స్ ఆఫీసర్, SHAR సెంటర్, వారి పేర శ్రీహరి కోట రేంజి పోస్టు ఆఫీసువద్ద రు. 5—00 విలువగల పోస్టల్ ఆర్డరుచు, దరఖాస్తులకు జతపర్చి పంపి ఈ క్రింది సంతకము దారునుండి పొంద వచ్చును.

టెండరు ఫారములు జారీ చేయుటకు ఆఖరు తేది 10—5—1977. పూర్తి చేసిన టెండరులు ఈ క్రింది సంతకము దారునికి చేరవలసిన ఆఖరుతేది 16.5.77 సా. 3—00 గంటలలోపు.

(సం) ఆర్. గోపాలరత్నం
హెడ్, పర్సనల్ అండ్
జనరల్ అడ్మినిస్ట్రేషన్ సెక్షన్.

ఆప్కో ఫ్యాబ్రిక్స్
తమ ప్రఖ్యాత సిల్కు, జరీ మరియు
నూలు చీరలు, బెడ్‌షీట్లు మరియు కార్పెట్లపై
తాము యిస్తున్న
20% డిస్కౌంట్‌ను
పురజనుల కోరికపై
తేదీ 30 ఏప్రిల్ 1977 వరకు
పొడిగించడమైనది.
★
నేడే మా ఆప్కో షో రూము దేనికైనను
విచ్చేసి, అందమైన ఆప్కో వస్త్రములను
మీ యింటికి తీసుకొనివెళ్ళండి.
★
జీతమున్న ఉద్యోగులకు కూడా
ఈ మంచి అవకాశము విస్తరించబడినది.
అరువు విక్రయములపై 10% రిబేటు

భుట్టోతో ఘర్షణ విరమణకు పాక్ ప్రతిపక్షాల షరతులు

ఇస్లామాబాద్, ఏప్రిల్ 28 : పాకిస్తాన్ ప్రధాన ప్రతిపక్ష నాయకులు, ప్రధాన మంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టోతో తమ ఘర్షణను విరమించి వేయటానికి షరతులను గురించి చర్చించారు. వీటిలో కొత్త ఎన్నికలు జరిపించటం, అవిశ్వాస ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం లాంటి ముఖ్యమైన అంశాలున్నాయి.

తొమ్మిది పార్టీలతో ప్రతిపక్ష సంయుక్త (పీ ఎన్ ఏ) తాత్కాలిక అధ్యక్షుడు పగారో సుల్తాన్ యూ సర్దార్ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, తమ ఉద్యమం తాత్కాలిక మంత్రివర్గంలో మూడింట రెండు వంతుల వాటా కోరుతుందని తెలియజేశారు.

ఆరు మాసాల నుండి రెండు మాసాల వ్యవధిలో కొత్త ఎన్నికలు జరిగే వరకు శ్రీ భుట్టో ప్రధానమంత్రిగా కొనసాగటానికి ప్రతిపక్షాలు అంగీకరించవచ్చునని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన సూచించారు.

శ్రీ భుట్టోకు, పీ. ఎన్. ఏ. కు మధ్య సంభాషణలకు విధించబడిన నిబంధనలపై గురువారం నాటికి ఒక ఒప్పందం కుదరవచ్చునని పీర్ పగారో (పగారో సుల్తాన్) తెలిపారు. మార్చి 7 నుంచి యిప్పటివరకు ప్రతిపక్షాలు జరిపిన ఉద్యమంలో 250 మంది దాకా మరణించారు.

బుధవారం రాత్రి శ్రీ భుట్టో పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పార్లమెంటరీ బృందంతో హఠాత్తుగా జరిపిన సమావేశం తరువాత విశేషరులతో మాట్లాడుతూ, తానుచేసే కొత్త ప్రతిపాదనలు పీపీ లేదనీ, యిప్పుడు సమాధానం పీ ఎన్ ఏ వారి నుంచే రావలసి వున్నదనీ తెలియజేశారు.

(ప్రతిపక్షాలకు తాను ప్రతిపాదించిన కొత్త సూత్రం ఏమిటో చెప్పటానికి శ్రీ భుట్టో నిరాకరించారు. అయితే ప్రతిపాదనలు చేసే శక్తిసామర్థ్యాలు తాను తగ్గిపోయాయన్నారు.

రాజకీయ పరిష్కారం తమకు ఎప్పుడూ ముఖ్యమనీ, యీ విషయంలో ప్రభుత్వం చాలా స్పష్టంగా వున్నదనీ ఆయన చెప్పారు.

(ప్రతిపక్ష నాయకులలో పీర్ పగారో కర్నలు ఇస్లామాబాద్ సివారలో వున్న సిబోలా పోలీసు శిక్షణ కళాశాలలో జరిగాయి వారాంతం నుంచి వారు అక్కడే నిర్బంధించబడ్డారు.

మధ్యమార్గం అనుసరిస్తున్న తెహ్రీక్ ఇస్టిక్లాల్ పార్టీ నాయకుడు ఎయిర్ మార్షల్ (రిటైర్డ్) అస్గర్‌ఖాన్‌ను లాహోర్ జైలు నుంచి యీ సమావేశానికి తీసుకువచ్చారు. సమావేశానికి హాజరైన సంఘటన నాయకులలో మవులానా మఫ్తీ మహమ్మద్, మవులానా షా అహ్మద్ నూరానీ, ప్రొఫెసర్ గఫూర్ అహ్మద్, షెర్బజఖాన్ మిజారీ వున్నారు. వీరంతా గడిచిన మాసం రోజుల నుంచి జైలులోనే వున్నారు.

(ప్రతిపక్షానికి సన్నిహితులైన అరుగురు (ప్రముఖ న్యాయవాదులను రాజ్యాంగ విషయాలపై తమకు సలహా యిచ్చే నిమిత్తం చర్చలలో పాల్గొనటానికి అనుమతించవలసి నదిగా పీ ఎన్ ఏ నాయకులు (ప్రధానమంత్రిని కోరినట్లు పీర్ పగారో చెప్పారు.

చర్చలను గురించి (ప్రతిపక్షాల వారు ఎంత ఎట్టుదలగా వున్నదీ దీనిని బట్టి గ్రహించవచ్చునని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

మవ్‌లంకర్ హాలులో ఏ. ఐ. సి. సి. సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28 : ఏ. ఐ. సి. సి. సమావేశం యిక్కడి పార్టీ (ప్రధాన కార్యాలయంలో గాక మవ్‌లంకర్ హాలులో జరుగుతుందని అధికార రీత్యా (ప్రకటన జరిగింది.

రెండులోజుల పాటు జరిగే యీ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికతో పాటు పదిమంది కార్యవర్గ సభ్యుల ఎన్నిక కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నిక గూడా జరుగవలసి వుంది.

ఇటీవలి లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ వైఫల్యాన్ని గురించి గూడ చర్చ జరుగుతుంది.

రాష్ట్రసాయి కార్మిక సదస్సు: మే 4 వ వారంలో ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 28 : రాష్ట్ర స్థాయి కార్మిక నాయకులు, కార్మికోద్యోగుల కార్యకర్తల సదస్సు సికిందరాబాదు మహబూబ్ కళాశాల హైస్కూలులో మే నెల 4వ వారంలో జరుగుతుంది. దాని కన్వీనరు శ్రీ సి. జి. రామచందర్ గురువారం నాడొక (ప్రకటనలో తెలియజేశారు.

రాష్ట్రంలోను, దేశంలోను కార్మికుల పరిస్థితి, కార్మిక విధానాన్ని ఈ సదస్సు సమీక్షిస్తుంది. (ప్రభుత్వ కార్మిక విధానాన్ని బలపరిచేందుకు కార్మిక సంఘాలను విధంగా కలుపుకురావాలి అనే విషయమై కేంద్ర, రాష్ట్ర (ప్రభుత్వాలకు సూచనలు కొన్నింటిని ఈ సదస్సు రూపొందిస్తుంది.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ రవీంద్రవర్మ కమ్యూనిస్టేతర మంత్రి శ్రీ వెంగళరావు శ్రీ అశోక్‌మెహతా (ప్రభృతులు ఈ సదస్సులో పాల్గొంటారు. రాష్ట్రంలోని కార్మిక సంఘాల నాయకులు కూడా హాజరవుతారు. (ప్రముఖ పారిశ్రామికులకు, కేంద్ర, రాష్ట్ర కార్మిక శాఖ అధికారులను పారిశ్రామిక సంబంధాలను అధ్యయనం చేసే వారిని ఆహ్వానించి వారి చేత (ప్రసంగాలు చేయిస్తారు. ఇందుకు సన్నాహ సంఘం ఒకదానిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ సదస్సు విషయమై ఆసక్తి కలవారు మహబూబ్ కళాశాల హైస్కూలులో తమను కలుసుకోవచ్చని శ్రీ రామచందర్ తెలియచేస్తున్నారు.

హైదరాబాదు, ఏప్రిల్ 28 : రాష్ట్ర వ్యవసాయశాఖ ఇంజనీర్లు ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశం మే 1న జరుగనున్నది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెల 23—వ తమ్మం జిల్లా పరు పల్లిలో తాలూకాపేట భవనాలకు (ప్రారంభోత్సవం జరిపారు. రెవిన్యూ మంత్రి శ్రీ పీ. పరపారెడ్డి, జి. కలెక్టరు శ్రీ పీ. ఏ. ఆర్. కె. ప్రసాద్ (ప్రభృతులు చిత్రంలో వున్నారు.

సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో 25 వ థిరీలో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ జత్తి విగిలు సు కొన్నారు.

బసిరెడ్డి మృతికి గవర్నర్ (ప్రభృతుల సంతాప (ప్రకటనలు

హైదరాబాదు, ఏప్రిల్ 28: శ్రీ పి. బసిరెడ్డి మృతికి పలువురు సంతాపాలు (ప్రకటించారు :

శ్రీ బసిరెడ్డి మరణంతో రాష్ట్రం (ప్రముఖ సీనియర్ నాయకులలో ఒకరిని కోల్పోయిందని గవర్నరు శ్రీ బి. జె. దివాన్ తమ సంతాప సందేశంలో అన్నారు. ఆయన మరణ వార్త విని నేను దిగ్భ్రాంతి చెందాను. ఆయనచేసిన గణనీయమైన సేవలను (ప్రజలు మరచి పోలేరన్నారు. శ్రీ దివాన్ ఆయన కుటుంబానికి తమ హృదయ పూర్వక సానుభూతి తెలియ జేశారు.

జనతాపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి తమ సంతాప సందేశంలో శ్రీ బసిరెడ్డి మరణవార్త దిగ్భ్రాంతి, మిగుల విచారం కలిగించిందన్నారు. శ్రీబసిరెడ్డి సమర్థుడయిన మంత్రి, ఆయన మృతి వలన తాను పితాన్నేహితుని కోల్పోయామని అన్నారు. ఆయన కుటుంబానికి శ్రీ తెన్నేటి (ప్రగాఢ సంతాపం తెలియ జేశారు.

శ్రీ బసిరెడ్డి మరణంతో తాము పూర్వమున రాష్ట్రం (ప్రముఖ మేధావిని, మంచి పాలనా దక్షుడిని కోల్పోయిందని శ్రీ లక్ష్మణ దాసు అన్నారు. తానవ సభ్యుడు శ్రీ చేకూరి కాశయ్య (జనతా) తమ సందేశంలో శ్రీ బసిరెడ్డి మృతిపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఆయన మరణం మనరాష్ట్రానికి ముఖ్యంగా జనతా పార్టీకి తీరని నష్టమని ఆయన చెప్పారు.

పీ. సీ. సీ. మాజీ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, మాజీమంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ (ఎం. ఎల్. ఎ.) (ప్రభృతులు శ్రీ బసిరెడ్డి మృతికి తీవ్ర సంతాపాన్ని (ప్రకటించారు. ఆయన కుటుంబానికి వారు తమ హృదయ పూర్వక సానుభూతిని తెలియ జేశారు. మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి శ్రీ బసిరెడ్డి సుదీర్ఘ జీవితానికి తమ సంతాపం వారి కుటుంబానికి సానుభూతి వెల్లడించారు.

శ్రీ శేషావతారం సంతాపం

గ్రామాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పరకాల శేషావతారం ఇట్లా చెప్పారు, స్నేహితుడు, బసిరెడ్డి మరణ వార్త దేశ భక్తులందరికీ దుఃఖ వార్త. నిజాయితీ పరుడు. నిష్కళంకుడు, మంచి మిత్రుడు, సౌజన్యుడు, అయిన మంచి వ్యక్తిని మనం కోల్పోయినాము. ఇది ఆంధ్ర దేశానికి తీరని లోటు. చాలా కాలంగా అనారోగ్యంలో ఉన్నవారికి ఈమధ్య జరిగిన రాజకీయ పరిణామాలు వారిని మరింత కృంగ దీసినవి వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియ చేస్తున్నాను'

రాయల సీమ జనరత్నం రాలిపోయింది. దేశంలో విధ్వంసాత్మకమైన మార్పులుజరుగుతున్న ఈ తరుణంలో రాయల సీమకు అవసరమైన ఈ సమయంలో వారిహఠాత్మరణం జనతాపార్టీకి, రాయలసీమ (ప్రజలకు తీరని లోటు అని తిరుపతి ఎం. ఎల్. ఏ. శ్రీ విజయభాస్కర మణి తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

శ్రీ బసిరెడ్డి జీవిత సంగ్రహం

శ్రీ బసిరెడ్డి స్వాతంత్రోద్యమం లోను, ఆంధ్రోద్యమం లోను పనిచేసిన నాయకులలో ఒకరు. 1907లో కడపజిల్లా పులివెందుల తాలూకా కొత్తపల్లిలో జన్మించారు1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 1946లోజిల్లాకాంగ్రెసుఅధ్యక్షులుఆయ్యారు భారత తాత్కాలిక పార్లమెంటులో సభ్యులుగా ఉన్నారు. కడప జిల్లా బోర్డుకు రెండు మారులు అధ్యక్షులుగా ఉన్నారు. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షులుగా ఉన్నారు. 1971లో శ్రీ పి. వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు తొలిపారి మంత్రి అయ్యారు (ప్రత్యేకాంధ్ర ఉద్యమ నాయకత్వం వహించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళ రావు మంత్రివర్గంలో పరిశ్రమల మంత్రిగా క్రిందటి ఆగస్టు వరకు పనిచేశారు. ఈమధ్యనే వారు కాంగ్రెసునుంచి రాజీనామా ఇచ్చి జనతాలో చేరారు. శాసనసభలో జనతా పక్ష నాయకులుగా ఎన్నికైనారు.

మే 7 వరకు చేనేత రిబేటు కాలం పొడిగింపు

హైదరాబాదు, ఏప్రిల్ 28 : చేనేత వస్త్రాల అమ్మకంపై రిబేటు ఇచ్చే కాలపరిమితిని మే 7వ తేదీ వరకూ పొడిగించినట్లు, చేతి మగ్గాలు, జవుళి కార్యదర్శి వెల్లడించారు. 20 శాతం వున్న ఈ రిబేటు నవ్యటం ఇదివరకటి ఏర్పాటు (ప్రకారం ఈనెల 30తో అంతం కావలసి వుంది.

ఆదోని మార్కెట్

ఆదోని, ఏప్రిల్ 28:—
నాటి క్లోజింగ్ ధరలు యిలా వున్నాయి :

వెరుశనగగింజలు	రు.	82—00
వేరుశనగకాయలు	రు.	217—00
యూనిట్	రు.	1875—00
పత్తి నిత్యత్తి లక్ష్మి		160—00
పామ్		160—00

అనంతపురం జిల్లాలో దుర్భిక్ష సహాయ కార్యక్రమాలు అమలు: (ప్రపంచబాంకు బృందం పరిశీలన

అనంతపురం, ఏప్రిల్ 28 : దుర్భిక్ష (ప్రాంతాల సహాయ కార్యక్రమం (కింద (ప్రపంచ బాంకు సహాయంతో అనంతపురం జిల్లాలో (ప్రారంభించబడిన వివిధ పథకాలు ఏ విధంగా అమలు జరుగుతున్నదీ పరిశీలించే నిమిత్తం ఎనుగురు సభ్యులతో కూడిన (ప్రపంచ బాంకు బృందం ఒకటి (ప్రస్తుతం జిల్లాలో పర్యటిస్తున్నది ఈ బృందం సభ్యులు ఎన్. జె. క్రాస్, జె. ఎం. కే, ఎల్. డబ్ల్యు. ఎల్. (బెల్, ఏ. ఎల్. రాబిన్‌సన్.

ఈ విధంగా రు. 13 కోటు ఖర్చు కాగల యీ మొత్తం పథకాలను (ప్రపంచ బాంకు, భారత (ప్రభుత్వము, ఆంధ్రప్రదేశ్ (ప్రభుత్వము సమంగా పెట్టుబడి పెడతాయి. ఇదికాక, జాతీయం చేయబడిన బాంకులు, సహకార కేంద్ర బాంకులు, భూమి అభివృద్ధి బాంకులు, స్వయంగా పశువుల కొనుగోలుకు బావుల బుణాలకు, వ్యవసాయపు పనులకు కావలసిన అప్పులకు సరిపడి సమకూరు స్తాయి.

ఈ (ప్రాజెక్టు క్రింద అమలు జరిగే (ప్రధాన కార్యకలాపాలు, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకము, అడవులు పెంపకము, పర్యాక దీర్ఘ అభివృద్ధి, నీటిపారుదల సౌకర్యాలు, మెట్ట సాగు మొదలైనవి.

నగర వార్తలు

గిరిజన సంక్షేమ సాంకేతిక విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి విశాఖపట్టణం లోని రంపచోడవరం (ప్రాంతానుండి పోగచేసిన కాయాచిత్రి ఉత్పత్తులను శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జి. ఎస్. ఎల్. వైశ్యవిద్యాలయం వద్ద పోలో పోలో ప్రారంభిస్తారు.

[illegible] కళలు, సమస్త రాష్ట్ర [illegible] లాకా [illegible] 29 లో ఈ (ప్రదర్శనం జరుగుతుంది. [illegible] ప్రదర్శనం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు (ప్రదర్శన జరుగుతుంది.

శుక్రవారం సాయంత్రం 6—30గంటలకు సీతాఫల మండీలోని బ్రాంచి (గంథాలయంలో సాహిత్య (ప్రదర్శన (తెలుగు) సైకోలాజీ జరుగుతుంది. సర్దార్ పటేల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రాజన్న శాస్త్రి ఉపన్యసిస్తారు. ఎల్. టి. సి. పర్సనల్ ఆఫీసర్ శ్రీ జి. కృష్ణారావు సభకు అధ్యక్షత వహిస్తారు.

నృత్యాంజలిలో నాట్యం నేర్చుకుంటున్న విద్యార్థినులు కుమారి మేనక కొమ్మారి, [illegible], [illegible], ఈ లోజ రవీంద్ర భారతిలో సాయంత్రం 6—30 గంటలకు రంగప్రవేశం చేస్తారు. నృత్యగురువు శ్రీ అల్లాడి కువ్వు స్వామి ముఖ్య అతిథిగా కార్య క్రమంలో పాల్గొంటారు. నృత్యగురువు శ్రీమతి కె. అమరేశ్వరి, సభకు అధ్యక్షత వహిస్తారు.

మార్కెట్ ధరలు

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 28

సీడ్(స్పాట్ క్లోసింగ్ క్లోజింగ్		
సైడ్(996)	రు. 1275	రు. 1275
(916)	రు. 1275	రు. 1275
స్టాండర్డ్ బంగారు	రు. 616	రు. 616
నూనెలు, నూనె విత్తుల ధరలు :—		
వేరుశనగ బోల్డు		రు. 213—00
క్వాలిటి		రు. 217—00
నూనె		రు. 92—75
ఆముదాలు చిన్నవి		రు. 185—00
,, బోల్డు		రు. 190—00
,, నూనె		రు. 74—50
ఆవపిండాలు, మద్రాసు		రు. 140—00
,, బోల్డు		రు. 137—00
నూనె మిదటి పట్టు		రు. 70—00
కమర్షియల్		రు. 64—00
కలకత్తా క్లోజింగు సెంటు (రెడి)		రూ. 1255—00

నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 28

నూనె గింజల మార్కెట్టులో ఈ రోజు క్లోజింగ్ ధరలు ఇట్లా వున్నాయి :

ఆముదపుగింజలు 100కి.	రు.	276—00
,, నూనె 10 కి.	రు.	64-00
,, పిట్టు 70 కి.	రు.	40-00
వేరుశనగగింజలు 80 కి.	రు.	330—00
,, నూనె 10 కి.	రు.	84—00
,, పిట్టు 70 కి.	రు.	125—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి, ఏప్రిల్ 28 : 1964 యూనిట్ స్కీము అమలుపరించి యూనిట్ ట్రస్టు యూనిట్ల అమ్మకం నేటి ఏప్రిల్ 29న రు. 11.25గా పుంటుంది. కొనుగోలు నేటి రు. 10.90

నాసిరో యూనిట్ల అమ్మకం నేటి గూ. 127.90 గా, కొనుగోలు నేటి 119.40గ వుంటుంది. అమ్మకాలు తాత్కాలికంగా ఆపేశారు.

హైదరాబాద్‌లో (గుడ్ల ధర

హైదరాబాద్, ఏప్రిల్ 28: హైదరాబాద్ మార్కెట్‌లో గురువారం కోడిగుడ్ల ధర డజన్ 1[illegible] — 3—60

(బహ్మంగారి ఆరాధనకు కిల్లంగిళ మూసివేత

కడప, ఏప్రిల్ 27 : కందిమల్లాయపల్లిలో శ్రీ వీరబ్రహ్మంగారి ఆరాధన ఉత్సవములు (ప్రశాంతముగా జరిగేటందుకు న్యాయ భద్రతలను కాపాడుటకుగాను నరసన్నపల్లి, మల్లెపల్లి, జంగంరాజుపల్లెలలో కల్లు, సారా వగైరాలమీద కాణాములను ఈనెల 23నుంచి 30వరకుమూసివేయవలసినదిగా జిల్లాకలెక్టరు ఉత్తర్వు చేశారు. ఈ మూసివేత వల్ల ఆ లైసన్స్‌దారులకు తీసు మినహాయింపు యివ్వబడుతుంది తెలియజేశారు.

ధర్మసాగరం చెరువు నీరు శుద్ధికి కమిషనర్ చర్యలు

వరంగలు, ఏప్రిల్ 28 : ధర్మసాగరం చెరువులో నీరు లోతు తగ్గి, నీటి వేడికి పెరిగి మిశ్రరించిన దాదువల్ల నీరు నీరు వాసన రావడంతో నగర (ప్రజలలో అందులు నీటిని భయాందోళనలను తొలగించేందుకు మున్సిపల్ కమీషనరు తాము తీసుకుంటున్న చర్యలను ఒక పత్రికా సమావేశంలో తెలియచేశారు.

చెరువులో నాచు తొలగించి నాచు వాసన నిర్మూలించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని మున్సిపల్ ఇంజనీరు శ్రీ సత్యనారాయణ అన్నారు. దుర్వాసన పోగొట్టేందుకు కార్బన్ కలపిన (పయోగం లేక పోయిందన్నారు. క్లోరైడు కూడా కలపి చూడామన్నారు. హైదరాబాదులో నీటిని పరీక్షకు పంపాం. అక్కడి లాబ్ శాస్త్రి జనవరి 6 వ తేదీన చెరువును పరిశీలించారు. 16 న మళ్ళీ వచ్చి చూచారు. రెండు మెటిక్ టన్నుల కాపర్ సల్ఫేట్ సరఫరా చేయమని చెండర్లు పిలిచాం. నాచును తొలగించే పని రెండు రోజుల్లో (ప్రారంభం కాగలదు అన్నారాయన.

తలకు రోజూ 150 గాలన్ల నీరు అవసరం. (ప్రస్తుతం చెరువు నీరు 31 లక్షల గాలన్లు, బోరు బావులనుంచి 7 లక్షల నీరు వస్తున్నాం. బోరు బావుల నీరు తోడేందుకు వెలకు రు. 18,000 విద్యుచ్ఛక్తి బిల్లు చెల్లిస్తున్నాం అని చెప్పారు.

నగరంలో 185 చేత పంపు లున్నాయని అన్నారు. ఆజంజాహి మిల్లుకు రోజుకు 2 లక్షల గాలన్ల నీరు, కాకతీయ వైద్య కళాశాలకు 1.10 లక్షల గాలన్లు, ఇంజనీరింగు కళాశాలకు 50 వేల గాలన్లు, కాజీపేట రైలు స్టేషనుకు 1.90 లక్షల గాలన్లు అమ్ముతున్నామన్నారు.

మునిసిపాలిటీలు మంచినీటి సరఫరా విషయంలో అశ్రద్ధ, నిర్లక్ష్యం చూపటం లేదని, పరిస్థితులకు లోను కావటం లేదని అన్నారు.

నగరంలో 000 దాకాబావి గోతులుండి (ప్రమాదాన్ని సూచిస్తూ కాల్వలను, ఎర్రని జెండాలు కొలాయిలలో (పదేశ్యం, స్వయంగా గోతులు పూడ్చుతూ (ప్రజాసౌకర్యాన్ని రక్షిస్తున్నారు. (ప్రజలు లోతైనబావులు కాజనీరు విడ్చిపెట్టేశారు. ఈ గోతులవల్ల, ఇళ్లల్లో పంపులకు నీరు (ప్రవేశించేందుకు అవకాశమున్న పత్రికలు గొట్టాలలో చేరుండా పాతిపెడ్తున్నారు.

(స్వ. వి.)

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— అజరి రాముడు— వెంకటేశ్, కోయిల్, మీరా, శోభన, సుజిత్. కల్పన— దీపక్, రాజేశ్వర్. కర్ణ— శాంతి. ఆదాలత— (ప్రభాత్. స్వామి అయ్యప్ప— అజంతా. రక్షణబంధం— రీగల్. ఆలు [illegible]— రత్నాజ. బంగారు బొమ్మలు— సుదర్శన్ 70, చిత్రాణి. నిరిగిపోయిన— నోబుల్. స్నేహం— సుదర్శన్ 35. తూర్పు పడమర— జగత్, అప్సర. శ్రీ కృష్ణావతారం— అలంకార్. దేశోద్ధారకులు— సంగం. సీతారామరహస్యం— సత్య. సీతగీతాపాటలే— [illegible]

హిందీ:— డాన్. సిర్— రాయల్టన్ 70, అల్కా, శామ్, సుబరాజ. ఆల్ కాబోగా— విక్రాంతి. లైలామజ్నూ— దిల్‌షాద్. ముక్తి— రాయల్. ఆనాథ్— శ్రీ శాయి. బైరాగ్— శారద, జింజగ— రాయల్టన్ 35. లక్షిబాబు 40 టిన్స్— ఘనా. నాటంక్— కల్పన. అమాల్— (ప్రకాష్. జంబిల్— ఆశా. అయోధ్— నవీరంగ్. జై సంతోషిమా— తాజమహల్. ఆల్ మోల్ సిటీ— మనోహర్. షర్తాంజ— (ప్రశాంత్. మదర్ ఇండియా— అశోక్. బజక్ జ కి పాంచ్ బాజ్— జమ్మర్ (పేమ్మర్ — స్కైలాక్. బిన్ బాదల్. బర్సాత్— లత. టోనంబర్ కే అమీర్— పాలస్. కాగజ్ కీ నావ్— మినర్వా. ఆలీబాబా— సర్కస్. లాడ్— విజయలక్ష్మి.

ఇంగ్లీషు:— సిద్దార్థా— టిపోలి. హవుస్ ఆఫ్ డార్క్ షాడోస్— లైట్ హవుస్. జులు— ప్లాజా. ది బర్డ్ లవ్స్— ఎలర్డ్రీ. జగ్గర్ నాట్— శ్రీనివాస.

ఉదయం సినిమాలు

తెలుగు:— దర్శపుత్రుడు— సంగం. ఇద్దరు మొనగాళ్లు— (ప్రభాత్. లోడికోడళ్ళు— సుదర్శన్ 35. చిరంజీవులు— కుమల్. లక్ష్మీకటాక్షం— శాంతి. చిల్లర దేవుళ్ళు— నోబుల్. మోసగాళ్ళకు సవాల్— దీపక్. నిలువుదోపిడి— సుదర్శన్ 70. గాంధి పుట్టిన దేశం— అలంకార్. రాజసందిని— అప్సర. తోడుదీడ— కల్పన. పట్టుకుంటే లక్ష— రవాత్‌మహల్. భాగ్యచక్రం— బాలాజి. దేవదాసు— లత. హంతకులు దేవాంతకులు— మినర్వా. మల్లీశ్వరి— సాగర్.

హిందీ:— విశ్వాసమాత్— స్కైలైన్. కాగజ్ కీ నావ్— నవ్‌రంగ్. ఆమానుష్— విక్రాంతి. ఆమానత్— దిల్‌షాద్. దోచట్నాపే— జమ్మర్

కన్నడ:— ముఖ సంసార్— బసంత్. తమిళం:— అవర్ ఎవర్కో పొందం— నటరాజ, లిబర్టీ. తనికుడిత్తనం— (ప్రశాంత్. ఇంగ్లీషు:— ఇట్స్ హాట్ ఇన్ పారడైజ్— పాలస్.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: నిర్బంధ డిపాజిట్ పథకాన్ని వెంటనే రద్దు చేయవలసినదిగా (ప్రభుత్వోద్యగుల జాతీయ ఫోరమ్ కార్యదర్శి శ్రీ బి. ఎల్. శర్మ (ప్రభుత్వాన్ని కోరారు.

MEDICAL

హోమియోపతిక్ డాక్టర్ రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేయండి. వివరములకు:
Board of Homeopathic Practitioners, Punjab Fazilka (Punjab)



కేరళ కొత్త మంత్రివర్గం పదవీ స్వీకారం

తిరువనంతపురం, ఏప్రిల్ 28: కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ బుధవారంనాడు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు.

రాజ్‌భవన్‌లో గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. వాంచూ శ్రీ ఆంటోనీచే పదవీ స్వీకారానికి సంబంధించిన క్రమాగాలు చేశారు.

శ్రీ ఆంటోనీతోపాటు 14 మంది మంత్రులు కూడా పదవీ స్వీకారం చేశారు. వీరంతా శ్రీ కరుణాకరన్ మంత్రివర్గంలోని వారే. ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇవ్వటంతో వీరి మంత్రి పదవులు కూడా పోయాయి.

ఎస్.బి. గిరి మృతికి సంతాపం

పానుమకొండ, ఏప్రిల్ 27: శ్రీ యస్. బి. గిరి మరణం పట్ల శ్రీ సి. జంగారెడ్డి (జనతాపార్టీ జిల్లా కన్వీనర్) తమ సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి సానుభూతి వెల్లడించారు. శ్రీ సి. జంగారెడ్డి మొన్నటి పార్లమెంటు ఎన్నికలలో వరంగల్ నియోజకవర్గం నుండి శ్రీ యస్. బి. గిరితో పోటీ చేసినారు.



రాయలసీమ అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. వీరరాఘవులు నాయుడు అనంతపురం జిల్లా విడవనకల్లులో మంచినీటి పథకానికి ఇటీవల శంకుస్థాపన చేశారు. మంత్రి శ్రీ చల్లా సుబ్బానాయుడు, ఎం. పి. శ్రీ డి. వెంకట్యా, ఎం. పి. శ్రీ పి. వెంకటనారాయణ, ఎం.ఎల్.ఏ. శ్రీ బి. జనప్ప, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ శివరామ కృష్ణయ్య చిత్రంలో వున్నారు.

నేడే 100వ రోజు
విజయవాడ ... శ్రీనివాసలో
(ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలకు)
2వ వారం
గుంటూరు ... రంగమహాల్

ఫిల్మ్ ఆర్ట్ పిక్చర్స్ వారి
సీతారామ వనవాసము
ప్రజాభిప్రాయం!.....
కలర్
* విడుదలకు ముందు, పాతకథ ఎన్నిసార్లు చూస్తాం!
* విడుదల తరువాత, చాలా కొత్త విషయాలు ఉన్నాయట!
* ఇప్పుడు.... ఓసారి చూసి తీరవలసిందే! తెలియని వింతలు ఎన్నో వున్నాయి!!

జగపతి

తిరుపతిలో ఆర్.టి.సి. సిబ్బంది నిరవధిక నిరాహారదీక్ష

(స్వకీయ విలేఖరి)

తిరుపతి, ఏప్రిల్ 28: తిరుపతి ఘాట్ రోడ్డు మీద కండక్టరు లేకుండా ఒక్క డ్రైవరు మాత్రమే బస్సు నడిపే పద్ధతికి నిరసనగా ఇరవై రోజుల క్రితం రిలే నిరాహారదీక్షను ప్రారంభించిన పూర్వపు టి.టి.డి రవాణా కార్మికులు బుధవారంనాడు దానిని నిరవధిక నిరాహార దీక్షగా మార్చారు. జాతీయ మజ్దూరు సమాఖ్య తిరుపతి విభాగం వారి సర్వసభ్య సమావేశంలో తీసుకున్న నిర్ణయానుసారం వారీ చర్య తీసుకున్నారు. బుధవారంనాడు నిరాహార దీక్షలో పదకొండుమంది పాల్గొన్నారు.

నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించే ముందు కార్మికులు తిరుపతి పురవీధులలో ప్రబోధించిన పూరేగింపు కూడా జరిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ యాజమాన్యం, టి.టి.డి ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ సి. అన్నారావు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ వారు నినాదాలు చేశారు.

తమ ఆందోళనను ఉధృతం చేయడానికి తిరుమల ఘాట్ రోడ్డుమీద కండక్టరు లేకుండా డ్రైవరు ఒక్కడే బస్సు నడిపించే పద్ధతిని నిషేధించి అదివరలో మాదిరిగా కండక్టరు, డ్రైవరు ఇద్దరు ఉండే పద్ధతిని మళ్ళీ ప్రవేశపెట్టిన ఆవశ్యకతను యాజమాన్య వర్గానికి తెలియజెప్పడానికి రవాణా కార్యాలయం ముందు నిరవధిక నిరాహారదీక్ష సాగించడానికి నిర్ణయం తీసుకొనబడినట్లు సమాఖ్య తన ప్రకటనలో తెల్పింది. తాము అనుచితమైన కార్మిక సాధనకు ఆందోళన జరుపుతున్నట్లు ప్రజలకు కలిగిన అపోహలను తొలగించడానికి రోడ్డు రవాణా సంస్థ జనరల్ మేనేజర్ వార్తాపత్రికలలో చేసిన ప్రకటనలకు కూడా సమాఖ్య సమాధానం ఇచ్చింది. 1975 ఆగస్టులో టి.టి.డి. రవాణా విభాగాన్ని రోడ్డు రవాణా సంస్థకు బదిలీ చేయడానికి తీసుకున్న చర్య రాజకీయ ప్రయోజనాలకు ఉద్దేశించబడిందని, రోడ్డు రవాణా సంస్థకు బదిలీ చేసేముందు తిరుమల ధర్మకర్తల మండలి సమావేశమైనప్పుడు సమావేశం ఏజెండాలో ఈ అంశం లేకపోయినప్పటికీ ఒక్క ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీ సి. అన్నారావు అనుమతిని తీసుకుని బదిలీ చేయడం జరిగిందని ప్రకటన తెల్పింది.

తిరుపతి—తిరుమల ఘాట్ రోడ్డుమీద బస్సులను నడపడం వల్ల తమకు నష్టం వస్తున్నదని జనరల్ మేనేజరు చేసిన ప్రకటనను కూడా కార్మికులు ఖండించారు. టి.టి.డి.కి రవాణా విభాగం వల్ల ఎల్లప్పుడూ లాభాలు వస్తుండేవని, టి.టి.డి. అడ్మినిస్ట్రేటివ్ నివేదికలను చూస్తే సవ్వెండు లక్షల రూపాయలు లాభం వచ్చినట్లు తెలుస్తుందని వారు చెప్పారు. కండక్టరు ఉన్నప్పటికీ లోగడ రెండు సార్లు ఘాట్ రోడ్డు మీద ప్రమాదాలు జరిగినట్లు జనరల్ మేనేజరు చేసిన ప్రకటనను కూడా వారు ఖండించారు. 1976 ఏప్రిల్ 17న ఘాట్ రోడ్డు మీద జరిగిన ప్రమాదాన్ని దర్యాప్తు చేసిన ఆర్.డి.ఒ నివేదికను గురించి ప్రస్తావించి, రోడ్డు రవాణా సంస్థ ప్రవేశపెట్టిన ఒకేవ్యక్తి బస్సు నడిపే పద్ధతివల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ఆందులో స్పష్టంగా తెల్పబడిందని చెప్పారు. ఇద్దరు వ్యక్తులు నడిపే పద్ధతిని వెంటనే పునరుద్ధరించాలని వారు కోరారు. ఈ విషయమై శాంతియుతంగా చర్చలు జరుపుకోవాలని యాజమాన్య వర్గానికి సమాఖ్య విజ్ఞప్తి చేసింది.

27న నిరవధిక నిరాహారదీక్ష పాల్గొన్నవారి పేర్లు:—శ్రీయుతులు కె. పార్థసారథి, ఎస్. మాధవరావు, బి. శాయన్న, ఎం. గోపాల్, ఎస్. ఆదయ్య, కె. ఆర్. జగదీశ్, వై. సూర్యనారాయణ, పి. హనుమంతరావు, కె.ఆర్.కె. రెడ్డి, డి. రాజయ్య, వై. అరుణాచలం.

విద్యుత్ కొరతపై దర్యాప్తుకు కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ కొరత గురించి కేంద్రం దర్యాప్తు జరిపించాలని కోరుతూ కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్‌కు ఒక విజ్ఞప్తి సమర్పించబడింది. ఆంధ్రప్రదేశ్ జనతా పార్టీ నాయకులు శ్రీ ఎల మంచిలి శివాజీ, శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు ఈ విజ్ఞప్తి సమర్పించారు.

లోకసభ ఎన్నికలవరకూ విద్యుత్ తుట్టెలో మిగులు రాష్ట్రమంటూ చెబుతూ వచ్చిన ఆంధ్రప్రదేశ్‌లో ఈ కొరత ఎన్నికల అనంతరం హఠాత్తుగా ఎందుకు ఏర్పడిందో తెలుసుకోవాలని వారు అందులో కోరారు.

దేవునిపల్లిలో ఇంటిపన్ను హెచ్చింపు

నిజామాబాదు, ఏప్రిల్ 28: కామారెడ్డి తాలూకా దేవునిపల్లిలో స్పెషల్ అధికారి శ్రీ సి. కె. రెడ్డి అధ్యక్షతన ఇటీవల గ్రామసభ జరిగింది. గ్రామాభివృద్ధికి, పురోభివృద్ధికి ఇంటిపన్ను 40 పైసల నుండి 60 పైసలకు హెచ్చించుటకు నిర్ణయం జరిగింది. సభ్యులంతా తమ తాయాతకు లా ఈ కార్యక్రమ విజయానికి కృషి చేస్తామని హామీ నిచ్చారు.

ఆ తాలూకాలోనే ఉగ్రవాయి గ్రామంలో పంచాయతీవారు పన్నులు నూరుశాతం వసూలు చేశారు. (స్వ. వి.)

దీర్ఘకాల సురక్షిత జీవితానికి ఫ్లూయిడ్‌లనే వాడండి.

కొన్ని బ్రేక్ ఫ్లూయిడ్లు అన్ని బ్రేక్ సిస్టాలన్నిటికి సురక్షితమయిన పద్ధతి — మీ బ్రేక్‌లకి ఏది అవసరమైనదో చదువుకుంటూనూ దాని అవసరతను క్షీణింపచేయకుండానూ దృఢపరచుకోండి.

మీ వద్దనుండి బ్రేక్ తోడ్పాటు కొన్ని సూచనలు స్వీకరించండి.

- సిలిండర్‌లో బ్రేక్ ఫ్లూయిడ్ తెలియని తరచుగా పరిక్షించండి, అవసరమయితే, మీరు డ్యూటీ బ్రేక్ ఫ్లూయిడ్‌తో SAE J 1703 వరకూ పెంచండి.
- మీ హైడ్రాలిక్ బ్రేకింగ్ సిస్టాలకి లోపలి భాగాలు అవసరమయితే క్రొత్తవి మార్చుకోవడానికి ఎప్పుడూ సరిక్షణమయిన బ్రేక్ ఫ్లూయిడ్‌కి తీసుకోగలరు.
- తప్పుగా దిన్న లేకుంటే రబ్బర్ సీల్స్‌ని, లోపలి హైడ్రాలిక్ భాగాలని ముట్టుకోకండి.
- సంవత్సరం గాని పిస్టన్ గాని గంటలపిసరప్పుడు క్రమముగా చేసప్పుడు లేక క్షీణించి పోతా వస్తుందు మాస్టర్ సిలిండర్ గాని వీల్ సిలిండర్ గాని ఎప్పుడూ ఉపయోగించక పద్దు.
- కొత్తవీల్ క్రమాంతో పోల్చి అవసరక్రమ మయిన వీల్ సిలిండర్ మరలరంగా గుర్తించవచ్చు. కొత్త వీల్ సిలిండర్ అది పెద్దదిగా ఉండి బాగా పని చేయగలదు.

మీ బ్రేకులు భద్రంగా వుండడానికి అవసరమయిన సిలిండర్ లింగ్ బ్రేక్ పార్ట్స్ అధికార హోదాలో వున్న డీలర్లనుండే కొనండి.

ఉచితం! ఉత్తమమయిన బ్రేకింగ్, బ్రేకింగ్ భద్రతల గురించి అమూల్యమైన సూచనలు ఎప్పుడూ వున్న ఇంగ్లీషు పుస్తకాన్ని మీ పేరు, చిరునామా పిన్ అక్షరాలతో వున్నదంగా తెలిపి ఈ పుస్తకాన్ని కోరండి.



బ్రేక్స్ ఇండియా లిమిటెడ్
పూణే, మహారాష్ట్ర 411 034

SAA/BI/2436 TEL





గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంటులు: మంత్రి హామీ

నల్గొండ, ఏప్రిల్ 27: గ్రంథాలయాలు ప్రజలలో పటుశక్తిని పెంపొందించి, వారి విజ్ఞానాభివృద్ధికి తోడ్పడే కేంద్రాలుగా రూపొందాలి. అందుకు గ్రంథాలయోద్యమంలో పాల్గొనే వారు పాటుపడాలి అని ఇటీవల ఇక్కడ ఏర్పాటైన 11 జిల్లా గ్రంథాలయ సదస్సు" ప్రారంభిస్తూ గ్రంథాలయశాఖ మంత్రి శ్రీ సి. హెచ్. జీవానందరావు సూచించారు.

నిధుల కొరతతో, తగిన సౌకర్యాలు లేని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక గ్రాంటు లభించగలవు. మాజీ ప్రధాన వ్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్కోటే సంఘం సిఫార్సులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి అని ఆయన అన్నారు.

ఎక్సయిజు శాఖమంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి సదస్సుకు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, ప్రజలు, స్వస్థందమంస్థలు గ్రంథాలయోద్యమ వ్యాప్తికి తోడ్పడాలన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు శ్రీ కోదాటి నారాయణరావు గ్రంథాలయోద్యమంతో తమకు గల సంబంధాన్ని వివరించారు మొకబడిన జిల్లాలో కొత్త గ్రంథాలయాలు ప్రారంభించేందుకు, ఉన్నవాటిని బలపరచేందుకు నిధులు అవసరం అన్నారు. జిల్లా 'లైబ్రరీ అథారిటీ' ప్రచురించిన "యువవాణి" అనే ప్రత్యేక సంచికను ప్రభుత్వ గ్రంథాలయాల డైరెక్టరు శ్రీ సత్యనారాయణ విడుదల చేశారు.

గ్రంథాలయాలకు కొత్తగా వెలువడిన ఉత్తమ గ్రంథాలు కొనేందుకు, పఠితలకు అవసరమైన వాతావరణం ఏర్పాటు చేసేందుకు శ్రద్ధ వహించాలన్నారు. మహాపురాణ గ్రంథాల వ్రాత ప్రతులను సేకరించి భద్రపరచాలని, ప్రముఖ కవుల, రచయితల రచనలు లభ్యంకాకుండా పోయే ప్రమాదం ఏర్పడకూడదని ఎన్. జి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ భక్తవత్సలరావు సూచించారు.

ప్రారంభంలో లైబ్రరీ థారిటీ అధ్యక్షుడు శ్రీ కె. వి. రెడ్డి ప్రసంగిస్తూ కేంద్ర గ్రంథాలయానికి 16 శాఖలులున్నాయని, తాలూకా కేంద్రాలలో సంచార గ్రంథాలయాలు ఏర్పాటైనాయని అన్నారు. ముఖ్య పట్టణాలలో విద్యార్థుల సౌకర్యంకోసం పుస్తకాల బాంకులు ఏర్పాటైనాయని చెప్పారు. కార్యదర్శి శ్రీ పి. సుదర్శన్ వందన సమర్పణ చేశారు.



సోవియట్ నేత్ర వైద్య నిపుణుడు ఆచార్య ఫ్యోదరోవ్ ప్రభృతులు హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఆయుర్వేద యునానీ ఆస్పత్రిని సందర్శించారు. భారతీయ వైద్య శాఖాధిపతి శ్రీ బి. ఎల్. నరసింహులు, ఆయుర్వేద వైద్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ డి. సంజీవరావు చిత్రంలో వున్నారు.

బినాకా టూత్ టూత్‌పేస్ట్
నోటికంతటికీ రక్షణకోసం

హాయిని గొల్పే ఆ కొత్తదనం— వాడిచూడటమే మరి దానికి నిదర్శనం.
ఈ పరీక్ష చేసి మీరే చూడండి!
బ్రష్ పైన బినాకా టూత్ పేస్టు పిండండి. తర్వాత బినాకా టూత్ పేస్టుకు కొద్దిగా ఆ పిళ్ళలో చేసి బాగా కలపండి. అది చెంతనే అన్ని వైపులకీ త్వరగా వ్యాపించి పిళ్ళలోని నురిసినంతా ఒక పక్కకి పట్టుతూ, నీటిని స్వచ్ఛంగా తేలగా ఎలా చేస్తుందో మీరే కనబడుతుంది.
మీ నోటిలో కూడా బినాకా టూత్ సరిగ్గా ఇలాగే పనిచేస్తుంది. దీని తెల్లాచెదరయి వ్యాప్తిచెంది ప్రత్యేకమైన పదార్థమే నోటిలో నలుమూలలా ఇట్టే వ్యాపించి దంతక్షయాన్ని కలిగించే సూక్ష్మ క్రిములను నియంత్రించి నోటిలోని దుర్వాసనలు రాకుండా కాపాడుతుంది.
బినాకా టూత్ మీకు కాజాదనపు అనుభవాన్ని సమ్మతమైన సంహార్దపు నోటి రక్షణనిస్తుంది.
బినాకా టూత్ బ్రష్ మీ నోటికి సరి "సురక్షితమైన" గుండ్రని చిగుళ్ళు మీ నోటిలోకి చేరుతవి
ARMS-CBT-15-75 Tel
మీ-మే 1977

కృష్ణా గుంటూరు. పైరైటీ పిక్చర్స్, ఉభయగోదావరి శ్రీనివాస థియేటర్స్ బ్యూటీస్
పైజాగ్: త్రివేణి కళాశాల, శ్రీ పద్మావతి పిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్: యస్.యన్.ఏ.పి. సిడెడ్: జయలక్ష్మి పిక్చర్స్
నెల్లూరు జిల్లా: "మహాలక్ష్మి పిక్చర్స్" ద్వారా.